ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -28 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 15 మే 2026



# ప్రతి శుక్రవారం నో వెహికల్ డే

- కాన్వాయ్ సైజు తగ్గించుకుందాం
- అత్యవసరమైతేనే విదేశీ పర్యటనలు
- ఏసీలు 24-26 డిగ్రీలను దాటొద్దు
- కొత్త వాహనాలు కొంటే.. ఈవీలే కొనాలి
- అవసరమైతే సైకిళ్లపై సచివాలయానికి
- జిల్లాల పర్యటనల్లోనూ పొదుపు దృష్టి
- ప్రతి అంశంలోనూ ప్రజలకు ఆదర్శం
- పొదుపు చర్యలపై క్యాబినెట్ సబ్ కమిటీ
- శాఖలవారీగా కార్యదర్శులు నివేదికలివ్వాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం

**అమరావతి, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో 'నా దేశం.. నా బాధ్యత' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. గురువారం జరిగిన క్యాబినెట్ భేటీలోను, అజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత మంత్రులు, అధికారులతో జరిపిన సమావేశంలోను ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన పొదుపు చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..**మిగతా 2లో...**

# రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'

- ఏంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం
- రాయలసీమను డి హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వ భారీ అడుగులు
- పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో ఏంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు
- డ్రోన్, డిఫెన్స్ రంగాల్లో మరో 12 కంపెనీల ప్రాజెక్టులకు శ్రీకారం
- వేల కోట్ల పెట్టుబడులతో పాటు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు


2లో.

# చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?

- ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన
- ఫీడ్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కైందంటూ తీవ్ర విమర్శలు
- ధరలు తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్
- లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరిక


2లో.

# ఆర్డీటీ మనందరి సంస్థ..

- రాజకీయాలకు అతీతంగా అండగా నిలుద్దాం: మంత్రి నారా లోకేష్
- ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి నారా లోకేష్ భరోసా

**శ్రీ సత్యసాయి మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
"ఆర్డీటీ సంస్థకు నా వంతు సహాయం చేయగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది మనందరి సంస్థ. ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఆర్డీటీకి మద్దతుగా నిలవాలి. ఈ సంస్థ సేవలు ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించాలి, అందుకు మా ప్రభుత్వం అండగా నిలబడుతుంది," అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, "నా యువగళం పాదయాత్రకు ముందు ఆర్డీటీ గురించి విన్నాను. కానీ పాదయాత్రలో వారు చేస్తున్న అద్భుతమైన**మిగతా 2లో...**



# చిన్న పరిశ్రమలకు భారీ ఊతం

- ఏపీ ఎస్ఎంఈఎక్స్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం
- లక్ష కోట్లతో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
: రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్ఎంఈ)లకు ఈక్విటీ, ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్**మిగతా 2లో...**


2లో.

# స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

విస్తృతస్థాయిలో పార్టీ నేతల సమీక్షలు
-నేడు సాధక్‌లతో పవన్ కళ్యాణ్ భేటీ

# యూపీలో గాలివాన.. 117 మందిమృతి

## 72 మందికి గాయాలు

**లఖ్‌నవూ, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
ఉత్తరప్రదేశ్‌లో అకాల వర్షాలు పెను విషాదాన్ని నింపాయి. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన భారీ వర్షాలు, పిడుగుపాట్లతో తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. వివిధ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఘటనల్లో 117 మంది మృతి చెందగా, 72 మంది గాయపడ్డారు. 170 పశువులు మృత్యువాత పడ్డాయి. 227 ఇళ్లు దెబ్బతిన్నాయి. అత్యధికంగా ప్రయాగ్‌రాజ్ జిల్లాలో 24 మంది మృతి చెందగా, భదోహీలో 18 మంది, మీర్జాపూర్‌లో 15 మంది, ఫతేపూర్‌లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉన్నావ్, బదాయూన్, ప్రతావీపగఢ్, బరేలీ, సీతాపూర్, రాయ్‌బరేలీ, చందౌలీ జిల్లాల్లో కూడా భారీగా ప్రాణనష్టం జరిగింది. మృతుల కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం ప్రకటించింది. రాష్ట్రంలో బుధవారం సాయంత్రం **మిగతా 2లో...**





# బండి భగీరథ్‌కు మధ్యంతర బెయిలుపై నేడు నిర్ణయం

- బాధితురాలి రెండు బర్త్ సర్టిఫికెట్లలో ఏది నిజం?
- వాదనలన్నీ విన్నాకే ముందస్తు బెయిల్‌పై నిర్ణయం
- విచారణ వచ్చే వారానికి వాయిదా వేసిన హైకోర్టు
- భగీరథ్ కోసం కొనసాగుతున్న పోలీసు గాలింపు

**హైదరాబాద్ మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ తనపై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన మధ్యంతర అప్లికేషన్(ఐఏ)పై శుక్రవారం ఉత్తర్వులు వెలువరిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, బాధితురాలికి సంబంధించిన రెండు బర్త్ సర్టిఫికెట్లలో ఏది వాస్తవమో తేల్చాలని సూచించింది**మిగతా 2లో...**

# ప్రతి శుక్రవారం నో వెహికల్ డే

**మొదటి పేజీ తరువాయి**

దేశం మనకు ఎంతో ఇచ్చిందని, ఇప్పుడు దేశానికి మనం తిరిగి ఇచ్చే సమయం ఆసన్నమైందని అన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు పొదుపు చర్యలు పాటిద్దామని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కేంద్రం అమలుచేస్తున్న అన్ని పొదుపు చర్యలను మనమూ పాటిద్దామని స్పష్టం చేశారు. వాటితోపాటు తనతోసహా మంత్రులు, అధికారులు తమ వాహన శ్రేణులను కుదించుకుని ఇంధన ఆదాపై దృష్టి పెట్టాలని కోరారు. మంత్రులు, అధికారులు తమ చాంబర్లలో ఏసీలను 24-26 డిగ్రీల్లో పెట్టుకోవాలని, దానివల్ల ఎంతో విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. మంత్రులు, అధికారులు వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునే అవకాశాలను పరిశీలించాలని కోరారు. బంగారం కొనుగోళ్లను తగ్గించుకుని ప్రజలకు ఆదర్శంగా నిలుద్దామన్నారు. అలాగే మంత్రులు, అధికారులు వ్యక్తిగత, అధికారిక విదేశీ పర్యటనలు పూర్తిగా తగ్గించుకోవాలని, అత్యవసరమయితే తప్ప వెళ్లొద్దని సూచించారు. శాఖలవారీగా సమావేశాలను ఆన్‌లైన్‌లో నిర్వహించుకోవాలని కోరారు. ఆయా శాఖల్లో ఎలాంటి పొదుపు చర్యలు పాటించవచ్చో అధ్యయనం చేసి కార్యదర్శులందరూ నివేదికలు ఇవ్వాలన్నారు. పొదుపు చర్యలపై క్యాబినెట్ సబ్ కమిటీని కూడా నియమిద్దామన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**మనమే ముందుందాం..**

"పొదుపు చర్యల్లో భాగంగా వారంలో ఒకరోజు (శుక్రవారం) 'నో వెహికిల్ డే'గా పాటిద్దాం. సమావేశాలను ఆన్‌లైన్‌లో వర్చువల్‌గా నిర్వహిద్దాం. ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా సాధ్యమైనంత వరకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ(ఆర్టీసీ బస్సులు)ను ఉపయోగిస్తే బాగుంటుంది. అవకాశం ఉంటే వాహనాలను పక్కనపెట్టి సైకిలింగ్, పాదయాత్రల ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలవాలి. అందరం సచివాలయానికి సైకిళ్లపై వద్దాం. వారానికో రోజు మంత్రులు, అధికారులు సైకిళ్లపై సచివాలయానికి వస్తే కచ్చితంగా అది ప్రజలపై ప్రభావం చూపి.. వారు సైతం అదే బాట పడతారు. విశ్వవిద్యాలయాల్లో ఆన్‌లైన్ క్లాసులు చెప్పడానికి అవకాశం ఉంటుందేమో పరిశీలించాలి. వర్సిటీలు, విద్యా సంస్థల్లో వారానికి 2 రోజులు విద్యార్థులు 'నో బైక్ డే ' పాటించాలి. ప్రభుత్వ శాఖల్లో వారానికి రెండ్రోజులు ఇంటి నుంచే పని (వర్క్ ఫ్రం హోం) చేసే విధానం రూపొందించవచ్చేమో చూడాలి. ఇంధనం విషయంలో తొలుత దేశం గురించి ఆలోచించాలి. పొదుపు చర్యలతో ఆదాయం తగ్గినా భరించేందుకు సిద్ధం. వాకింగ్, సైక్లింగ్ తదితర పర్యావరణ హితమైన చర్యలు పాటించాలి. రైతులు కూడా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి. నానో ఎరువులు, సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలి."

**ఈవీ స్టేషన్లను పెంచుదాం..**

"రాష్ట్రంలో ఈవీ స్టేషన్ల పెంపులో భాగంగా ఆయా సంస్థలకు ప్రోత్సాహకాలు అందిద్దాం. ట్రాఫిక్‌లో ఎక్కువ సేపు వాహనాలు నిలవకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ తీసుకుంటున్న పొదుపు చర్యలపై సమీక్షిస్తాం. స్వదేశీ పర్యాటకం, స్వదేశీ ఉత్పత్తులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. మన దేశంలోనే అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. విదేశీ ప్రయాణాలు తగ్గించుకుని వేసవి, ఇతర సెలవు రోజుల్లో ఆయా ప్రాంతాలను సందర్శించాలి. విదేశీ వస్తువుల కొనుగోళ్లను తగ్గించి స్వదేశీ తయారీ ఉత్పత్తులను ఎక్కువగా వాడాలి. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాలను సీరియస్‌గా తీసుకోవాలి. ఎప్పటినుంచో చెబుతున్నా, నా మాటలను చాలా మంది మంత్రులు సీరియస్‌గా తీసుకోలేదు. పదేళ్ల క్రితమే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) ఆవశ్యకతను ప్రస్తావించాను. మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టకపోవడంతో అమలులో తీవ్రజాప్యం చోటుచేసుకుంది"

"కేంద్రం డీలిమిటేషన్ విషయంలో చాలా పట్టుదలతో ఉంది. 2029 ఎన్నికల నాటికి ఈ ప్రక్రియ తప్పకుండా జరిగే అవకాశం ఉంది. దానికి తగ్గట్టుగా మనం ఇప్పటి నుంచే సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. గత ఏడాది ఎలాంటి సంక్షోభ పరిస్థితులు లేకున్నా, యూరియా లభ్యత బాగున్నా, నిర్వహణ లోపంతో చాలా ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈసారి యూరియా విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది".

**ఒక్కసారిగా ప్రకటనలొద్దు: పవన్**

పొదుపు చర్యలపై ప్రభుత్వం ఒక్కసారిగా ప్రకటనలు, ప్రచారం మొదలుపెడితే ప్రజలు భయపడిపోయే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముందుగా పరిస్థితిని వివరించి, వారికి అవగాహన కల్పించాక ముందుకు వెళితే బాగుంటుందని సూచించారు. సీఎం స్పందిస్తూ, 2-3 రోజులు పూర్తిస్థాయి అవగాహన కల్పించి, ఆ తర్వాత కార్యాచరణ ప్రకటిద్దామని అన్నారు.

క్యాబినెట్ సమావేశం ప్రారంభమయ్యే సమయానికి ఒకరిద్దరు మినహా కార్యదర్శులు హాజరుకాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. అందరికీ సమాచారం ఇచ్చారా అని అక్కడే ఉన్న ప్రత్యేక సీఎస్ విజయానంద్‌ను ప్రశ్నించారు. బుధవారం రాత్రే అందరికీ సమాచారం పంపామని ఆయన తెలిపారు. దీంతో సీరియస్ అయిన సీఎం.. సమావేశానికి రాని వారి పేర్లు, ఆలస్యంగా వచ్చిన వారి పేర్లు నోట్ చేసుకుని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం: సీఎం**

అగ్రిగోల్డ్ బాధితులకు ఆరు నెలల్లో న్యాయం చేయాలని సీఎం ఆదేశించారు. ముగ్గురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ నియమించాలని నిర్ణయించారు. ఎనిమిది రాష్ట్రాల్లో సుమారు 19.18 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉండగా, ఒక్క ఏపీలోనే సుమారు 11.57 లక్షల మంది ఉన్నారని హోం మంత్రి అనిత తెలిపారు. వారిలో ప్రతి ఒక్క బాధితుడికీ న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో కొందరు అధికారులు సైతం అగ్రి గోల్డ్ బాధితులకు చెందాల్సిన ఆస్తులను స్వాహా చేశారని, ఇది బాధాకరమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత సమయంలోగా అగ్రి బాధితులకు న్యాయం చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

# బండి భగీరథ్‌కు మధ్యంతర బెయిలుపై నేడు నిర్ణయం

. **మొదటి పేజీ తరువాయి**

ప్రధాన పిటిషన్ అయిన ముందస్తు బెయిల్‌పై విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. తనపై పేట్‌బషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, ఒకవేళ అరెస్టు చేసినా వెంటనే బెయిల్‌పై విడుదల చేసేలా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టీ మాధవీదేవి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. అయితే, ఈ కేసులో సత్వర విచారణపై బాధితురాలి తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేయగా.. బాధితురాలి తరఫు వాదనలు వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వమని న్యాయస్థానం తేల్చిచెప్పింది. విచారణ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల తీరుపై ధర్మాసనం కొంత అసహనం వ్యక్తం చేసింది. భగీరథ్ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. విచారణకు హాజరుకావడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి భగీరథ్ సిద్ధంగా ఉన్నారని, తాము కేసును కొట్టేయమని కోరడం లేదని, అరెస్టు నుంచి రక్షణ మాత్రమే కోరుతున్నామని తెలిపారు. సుప్రీం కోర్టు గత తీర్పుల ప్రకారం ఈ కేసులో భగీరథ్ బెయిల్‌కు అర్హుడని, ప్రస్తుతానికి మధ్యంతర ఉపశమన ఉత్తర్వులివ్వాలని కోరారు. ప్రభుత్వం తరఫున పీపీ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. 'బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ముందుగా కేసు నమోదు చేశారు. బాధితురాలి వాంగ్మూలం రికార్డు చేసిన తర్వాత సెక్షన్లు మార్పు చేశారు' అని చెప్పారు. బాధితురాలి తరఫున న్యాయవాది పప్పు నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. నిందితుడు పరారీలో ఉంటూ ముందస్తు బెయిల్ కోరడం విడ్డూరంగా ఉందని, అంతేకాక అంత అత్యవసరం బెయిల్ కోరడం సరికాదన్నారు.మధ్యంతర ఉపశమన ఉత్తర్వులిస్తే ముందస్తు బెయిల్ ఇచ్చినట్లేనని తెలిపారు. నిందితుడికి బెయిల్ వస్తే బాధితురాలు, ఆమె కుటుంబాన్ని వేధింపులకు గురి చేసే అవకాశం ఉందన్నారు. బాధితురాలి స్టేట్‌మెంట్‌ను కోర్టుకు సమర్పించేలా ఆదేశాలివ్వాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ముందస్తు బెయిల్ మధ్యంతర అప్లికేషన్‌పై వాదనలు విని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. ప్రధాన పిటిషన్‌లో విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు. కాగా, మధ్యంతర రక్షణపై తీర్పును న్యాయస్థానం శుక్రవారానికి వాయిదా వేసింది. దీంతో ఇప్పటికే పోలీసులు ఇచ్చిన నోటీసులకు విచారణకు తప్పక హాజరుకావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో బండి భగీరథ్ శుక్రవారం పోలీసు విచారణకు వస్తాడా? లేదా కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగుతాడా ? అనేది చూడాలి.

# యూపీలో గాలివాన..117 మందిమృతి

**మొదటి పేజీ తరువాయి**

వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, భారీ క్యుములోనింబస్ మేఘాలు అనేక ప్రాంతాలను కమ్మేశాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలతో భారీ హోర్డింగులు, రేకుల షెడ్లు ఎగిరిపోగా, చెట్లు నేలకొరిగాయి. రోడ్లపై చెట్లు విరిగిపడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొన్ని వాహనాలు చెట్ల కింద నలిగిపోయాయి. అనేక ఇళ్లు ధ్వంసమవగా, శిథిలాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. భదోహి జిల్లాలో ఓ వంతెన కూలి అనేక మంది గంగానదిలో పడిపోయారు. మీర్జాపూర్‌లో మరో వంతెన దెబ్బతిని దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతాప్‌గఢ్, కాన్పూర్ జిల్లాలో పిడుగుపాట్లకు గురై నలుగురు ప్రాణాలు కోల్పోయారు. బరేలీ జిల్లాలోని బమియానా గ్రామంలో భారీ గాలులకు నన్హే మియా అనే ఆటో డ్రైవర్ రేకుల షెడ్డుతో పాటు సుమారు 50 అడుగుల ఎత్తుకు ఎగిరి పక్కన ఉన్న పొలాల్లో పడిపోయాడు. కొట్టుకుపోతున్న రేకుల షెడ్డును ఆపబోయి అతడు ఈ ప్రమాదానికి గురయ్యాడు. ఈదురుగాలుల తీవ్రత ఎంత ప్రమాదకరంగా ఉందో తెలిపే ఈ వీడియో సోషల్ మీడియా లో వైరల్ అయ్యింది. ఈ ఘటనలో చేతులు, కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడిన నన్హే మియా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలపై అధికారు లు వెంటనే స్పందించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. సహాయక చర్యలు వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, డివిజనల్ కమిషనర్లకు సూచించారు. ప్రతి మూడు గంటలకు ఒకసారి తనకు నివేదికలు పంపాలని ఆదేశించారు.

# చిన్న పరిశ్రమలకు భారీ ఊతం

**మొదటి పేజీ తరువాయి**

ఎస్ఎంఈ ఎక్స్ఛేంజ్ (ఏపీఎస్ఎంఈఎక్స్) ప్రారంభానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు కూడా నిర్ణయించింది. ఇది ఏపీఎస్ఎంఈఎక్స్ రూపకల్పనకు సంబంధిత వర్గాలతో సంప్రదింపులు, రెగ్యులేటరీ సంస్థలతో సమన్వయంతో సమగ్ర ప్రతిపాదనలను రూపొందించి సమర్పిస్తుంది. విశాఖపట్నం జిల్లాలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో అనుసంధానంగా గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి రిలయెన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు 854.97 ఎకరాల భూమి కేటాయించి.. ప్రోత్సాహకాలను విస్తరించాలని క్యాబినెట్ నిర్ణయించింది. విశాఖ జిల్లాలోని పోలిపల్లి, భోగాపురం ఈస్ట్, భోగాపురం వెస్ట్ గ్రామాల్లో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతారు. భూమిని 25 శాతం రాయితీతో కేటాయిస్తారు. రూ.1,08,010 కోట్ల భారీ పెట్టుబడితో వచ్చే ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అలాగే క్యారియర్ ఎయిర్‌కండిషనింగ్ అండ్ రెఫ్రిజిరేషన్ లిమిటెడ్ సంస్థ తిరుపతి జిల్లా శ్రీసిటీలో అడ్వాన్స్‌డ్ ఎయిర్ కండిషనింగ్, రిఫ్రిజరేషన్ ఉత్పత్తుల తయారీ యూనిట్ నెలకొల్పడానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సిఫారసుల ఆమోదం సహా క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి విలేకరులకు వివరించారు.

# ఆర్డీటీ మనందరి సంస్థ..

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమాలను కళ్లారా చూశాను. ఇంట్లో వికలాంగులుగా పుట్టిన పిల్లలను కొందరు తల్లిదండ్రులు బాధతో వదిలేస్తే, అలాంటి పిల్లలను సొంత బిడ్డల కన్నా గొప్పగా చూసుకుంటున్న ఆర్డీటీ పాఠశాలను చూసి చలించిపోయాను. అనంతపురం పాదయాత్రలో మొదటిసారి మాంచో ఫెర్రర్ గారిని కలిశాను. ఆర్డీటీ కేవలం ఒక సంస్థ కాదు, అదొక ఉద్యమం. 57 ఏళ్లుగా పాఠశాలలు, ఆసుపత్రులు, క్రీడలు, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో సేవలు అందిస్తున్న తీరు నన్ను కదిలించింది. పాదయాత్ర ఇతర జిల్లాలకు వెళ్లినా, నా ప్రసంగాల్లో ఆర్డీటీ గురించి పదేపదే ప్రస్తావించాను," అని గుర్తు చేసుకున్నారు.

"సమాజానికి మంచి చేస్తున్న ఏ సంస్థకైనా ప్రభుత్వం అండగా నిలబడాల్సిన బాధ్యత ఉంది. గతంలో ఆర్డీటీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు, నేను వ్యక్తిగతంగా మాంచో గారితో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కొన్ని అపోహలను తొలగించి, ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ వచ్చేలా చూశాం. వెనుకబడిన జిల్లాను దత్తత తీసుకుని, ఇక్కడి ప్రజలను ప్రేమతో చూస్తున్న ఈ వ్యవస్థకు అండగా నిలబడటం మన బాధ్యత. మున్ముందు కూడా అండగా ఉంటాం. మాంచో గారు తెలుగులో మాట్లాడుతుంటే నేను ఆశ్చర్యపోయాను. తాను పుట్టి పెరిగింది ఇక్కడేనని, 13 ఏళ్ల వరకు తనకు ఇంగ్లీష్ రాదని ఆయన చెప్పడం వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది," అని లోకేష్ వివరించారు.

"ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే పాదయాత్ర చేశాను. ఈ క్రమంలోనే ఆర్డీటీ వంటి పవిత్ర సంస్థలకు జీవితాంతం అండగా నిలబడాలని నిర్ణయించుకున్నాను. వారి సేవలో నా వంతు 0.001 శాతం సహాయం చేయగలిగినా అది నా అదృష్టం. ఇక్కడి పీడియాట్రిక్ వార్డులో ఒక తండ్రి తన బిడ్డకు గుండె ఆపరేషన్‌ను ఆర్డీటీ ఉచితంగా చేసిందని చెప్పినప్పుడు, నాపై బాధ్యత మరింత పెరిగింది. అందుకే ముఖ్యమంత్రి గారు కూడా ఇది నా బాధ్యత అని చెప్పారు. తెలుగుజాతి మొత్తం ఆర్డీటీకి అండగా నిలబడాలి. కేవలం రాయలసీమకే పరిమితం కాకుండా, మీ సేవలను రాష్ట్రమంతా విస్తరించండి, మేం అండగా ఉంటామని మాంచో గారిని కోరుతున్నాను," అని లోకేష్ పిలుపునిచ్చారు.

కష్టకాలంలో ఓర్పుతో ప్రజలకు సేవ చేసినందుకు మాంచో ఫెర్రర్‌కు లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. దీనిపై స్పందించిన ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, "మొదటిసారి మా ఆసుపత్రికి వచ్చిన లోకేష్ గారికి అభినందనలు. ఏడాదిగా మేము ఎన్నో కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన మాకు అండగా నిలిచారు. ఆయన సహకారానికి నా కృతజ్ఞతలు," అని అన్నారు. మంత్రి హోదాలో తొలిసారిగా బత్తలపల్లి వచ్చిన నారా లోకేష్‌కు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆసుపత్రి హెడ్ డాక్టర్ పి. లలితా దేవి, సిబ్బంది, స్థానికులు ఘన స్వాగతం పలికారు. విదేశీ విరాళాలు నిలిచిపోవడంతో ఆర్డీటీ సేవలకు ఆటంకం



ఏర్పడినప్పుడు, యువగళం పాదయాత్రలో లోకేష్ ఆ సంస్థకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక కేంద్రంతో సంప్రదించి ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలోనే ఆయన పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

పర్యటనలో భాగంగా లోకేష్ మొదట ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం, మాంచో ఫెర్రర్ మాతృమూర్తి అన్నే ఫెర్రర్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలోని చిన్నపిల్లల వార్డును సందర్శించి, తలసేమియాతో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. సింధూర, గురు లోకేష్ వంటి పిల్లలతో సరదాగా సంభాషిస్తూ వారిలో ధైర్యం నింపారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఎస్. సవిత, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?

## ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన

**విజయవాడ, మే 14 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జగన్ హెచ్చరించారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆక్వా రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని జగన్ విమర్శించారు. "మీ పరిపాలనలో దోపిడీకి ఏ రంగమూ మినహాయింపు కాదు. చివరకు ఆక్వా ఫీడ్ ధరల విషయంలో కంపెనీలతో కుమ్మక్కై ఆక్వా రైతులను కూడా దోచుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. ఫీడ్ కంపెనీల యాజమాన్యాలు టీడీపీ సానుభూతిపరులని, కమీషన్ల కోసం వారితో చంద్రబాబు లాలూచీ పడ్డారని, అందుకే వారు అడ్డగోలుగా ధరలు పెంచుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులను సిండికేట్ల నుంచి, దళారుల బారి నుంచి కాపాడేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, ముఖ్యమంత్రి చైర్మన్‌గా 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఏపీఎస్ఏడీఏ)ని ఏర్పాటు చేశామని జగన్ గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా సీడ్, ఫీడ్ నాణ్యత, ధరలను నియంత్రించడంతో పాటు, ఆక్వా ఉత్పత్తులకు ప్రభుత్వమే ధర నిర్ణయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనికితోడు, ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును కేవలం రూ.1.50కే అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు

# రాయలసీమ ఇకపై'రక్షణ సీమ'

## పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో ఏఎంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి భూమిపూజ చేయనున్న సీఎం చంద్రబాబు

**శ్రీ సత్యసాయి మే 14 (రిపబ్లిక్ న్యూస్):**

ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో నిలిచిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో 'రక్షణ సీమ'గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు రాయలసీమ వేదిక కానుంది. ఇందులో భాగంగా, శుక్రవారం శ్రీ సత్యసాయి



జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏఎంసీఏ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది

**పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు భూమిపూజ**

దేశ రక్షణ వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు పుట్టపర్తిలో పునాది రాయి పడనుంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. సుమారు రూ.15,803 కోట్ల భారీ బడ్జెట్‌తో, 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి 5వ తరం స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను అభివృద్ధి చేస్తారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ వంటి అత్యాధునిక సామర్థ్యాలు ఈ యుద్ధ విమానాల ప్రత్యేకత. కేవలం తయారీనే కాకుండా, వాటి టెస్టింగ్ కూడా పుట్టపర్తిలోనే చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికి అనుబంధంగా వచ్చే ఇతర పరిశ్రమల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని, దీనికోసం ప్రభుత్వం మరో 400 ఎకరాలు కేటాయించింది.

# స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

**విజయవాడ, మే 14 (రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయంగా కీలకంగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగబోయే ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల బలం మరోసారి చాటనుంది. ప్రత్యేకంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే వ్యూహరచన ప్రారంభించాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ వార్డుల పునర్విభజన, రాజకీయ పరిస్థితులపై విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తోంది. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లాల వారీ నివేదికలు సమర్పించడం, కూటమి వ్యూహాలపై చర్చించడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధకులతో పవన్ కల్యాణ్ సమావేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ దృష్టి సారించింది. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వార్డులు, డివిజన్ల పునర్విభజన అంశంపై కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ భేటీకి పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, వార్డుల పునర్విభజన, కూటమి వ్యూహాలపై సమగ్ర చర్చ జరిగింది.

# ఘనంగా మంత్రి పయ్యావుల పుట్టినరోజు వేడుకలు




**విజయవాడ ప్రతినిధి, మే 14, ( రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో మంత్రి పయ్యావుల కేశవ్ కేక్ కట్ చేయగా, సహచర మంత్రులు మంత్రి కేశవ్ కి ఆప్యాయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా



లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌలి శాఖ మంత్రి ఎస్.సవిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, సహచర మంత్రులు మంత్రి పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలి

## 20 రోజుల్లో మార్పు రావాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్, మే 14,(రిపబ్లిక్ న్యూస్):** నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యంను మరింత మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలో శానిటేషన్ నిర్వహణపై నగరపాలక సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**చెత్త తరలింపులో ప్రణాళిక సరిగా ఉండాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ల పరిధిలో శానిటేషన్ కు సంబంధించి డోర్ టు డోర్ మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. చెత్తను తీసుకుని వెళ్లే వాహనాలకు సంబంధించి రియల్ టైం మానిటరింగ్ కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి 20 రోజుల్లో ఖచ్చితంగా మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం వారిగా డస్ట్ బిన్లను ఎప్పుడు తొలగిస్తారు, ఏ సమయంలో తొలగిస్తారు అనేది ప్రణాళిక ఉండాలన్నారు. చెత్త తరలింపులో ప్రణాళిక సరిగా ఉండాలని, పారిశుధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఇన్చార్జి ఎంహెచ్వో సునీత, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# కర్నూలులో అక్రమ అరెస్టులకు నిరసనగా వైస్సార్సీపీ ధర్నా

**“పోలీసులను అడ్డుపెట్టుకుని వైస్సార్సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు” అంటూ కూటమి ప్రభుత్వంపై నేతల ఆగ్రహం**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 14)** కర్నూలు నగరంలో వైస్సార్సీపీ శ్రేణులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, పోలీసుల వేధింపులకు నిరసనగా వైస్సార్సీపీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు యువజన విభాగ నాయకుడు బాలుని అరెస్ట్ చేసేందుకు 3వ పట్టణ పోలీసులు ఇంటికి వెళ్లడంతో, పోలీసుల బెదిరింపులకు భయపడి అతను ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని నేతలు ఆరోపించారు.


అలాగే ఇటీవల ఓ యువకుడు రాసిన సూసైడ్ నోట్లో ఐటీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడి పేరు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కేసు కూడా నమోదు చేయలేదని విమర్శించారు. అదే అంశంపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వైస్సార్సీపీ కార్యకర్త సన నరసింహను మాత్రం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారని మండిపడ్డారు.

ఎలాంటి ఫిర్యాదులు లేకుండానే తప్పుడు కేసులు నమోదు చేస్తూ, పోలీసులను ఉపయోగించి టీడీపీ ప్రభుత్వం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ “రెడ్ బుక్ రాజకీయాలకు” వ్యతిరేకంగా ఈ ధర్నా నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డా. ఆదిమూలపు సతీష్, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, అహ్మద్ అలీ ఖాన్, కాటసాని ఓబుల్ రెడ్డి, బుట్టా ప్రతూల్ తదితర నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైస్సార్సీపీ నాయకులను ఎంత అణచివేయాలని ప్రయత్నించినా పార్టీ శ్రేణులు అంతకంతకు బలపడతాయని, ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని నేతలు కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

## వివాహానికి హాజరైన మాజీ ఎంపీ, చైర్మన్, వైసిపి నాయకులు




**బేతంచెర్ల ప్రతినిధి, మే 14(రిపబ్లిక్ న్యూస్)**

బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు పాణ్యం టైలర్ ఆనంద్ & లక్ష్మీదేవి దంపతుల కుమారుడూ గోవర్ధన్& దీ సింధు వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీ లోని దీూ మురళీధర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ వివాహానికి హాజరైన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల సీనియర్ వైసిపి నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,సంజీవ నగర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు

# బేతంచెర్ల మండల కేంద్రంలో ఉరుసు వేడుకలలో వైసిపి నాయకులు



**బేతంచెర్ల ప్రతినిధి, మే 14(రిపబ్లిక్ న్యూస్)**

బేతంచెర్ల పట్టణంలోని అంగళ్ళ బజారు సమీపాన వెలసిన సయ్యద్ మహమ్మద్ దివాన్ షా ఖాద్రి ఉరుసు వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతులు అల్తాఫ్ హుస్సేన్ సాహెబ్, నిషార్ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా నిర్వాహకులు ఆహ్వానం మేరకు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీం, పబ్లిసిటీ వింగ్ వలి భాష, వన్నూరు సాహెబ్ హాజరై దర్గాలో ఫతేహాలు సమర్పించి. అందరికీ మంచి జరగాలని ప్రార్థనలు చేశారు

# ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లి, బైరాపురం గ్రామాల్లో బడి పిలుస్తుంది కార్యక్రమం







**ఓర్వకల్లు ప్రతినిధి, మే 14(రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లి గ్రామంలో ‘బడి పిలుస్తుంది’ కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ ఓంకార్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు జు. బాలవర్ధిరాజు, రంగస్వామి, ప్రసన్న భారతి మేడం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు, బ్యాగులు, నోటు పుస్తకాలు వంటి సౌకర్యాలు అందిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు.

# చక్కెర ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం

## ఎగుమతులను నిషేధిస్తూ ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, మే 14 (రిపబ్లిక్ న్యూస్):** పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.

## ఘనంగా భజరంగ్ "బెల్లం టీ" కేఫ్ ప్రారంభోత్సవం



**అనంతపురం సంక్షేమం, మే 14,(రిపబ్లిక్ న్యూస్):**
భజరంగ్ "బెల్లం టీ" కేఫ్ ను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. గురువారం ఆత్మీయులు, కుటుంబ సభ్యుల మధ్య బెల్లం టీ కేఫ్ ను అందరికీ ఆప్తులు అయిన అరిగెల మనోహర్ తో కలిసి ప్రారంభించారు. అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ముందు సాయి నగర్ "జీరో క్రాస్" లో నున్న రజిని బార్ వీధిలో శివశంకర్ ఆసుపత్రి ఎదురుగా భజరంగ్ బెల్లం టీ కేఫ్ ను ప్రారంభించి స్వీట్లను పంచి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు యాలేరు పూజారి గోవింద్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కొత్త కొత్త బిజినెస్ లు నిర్వహించాల్సిన అవసరం ఉంది. వాటికి దీటుగా కస్టమర్లను దృష్టిలో ఉంచుకొని నాణ్యత ప్రమాణాలే లక్ష్యంగా టీ కేఫ్ ను ప్రారంభించామన్నారు. రుచి , సుచి నాణ్యత పరిశుభ్రతకు మారుపేరు భజరంగ్ బెల్లం టీ కేఫ్ అనంతపురం నగరంలో బ్రాండ్ గా నిలబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్త పరిచారు. సు విశాల, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ టీ కేఫ్ ను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## నకిలీ మందులు కల్తీ ఎరువులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




**చౌడేపల్లి ప్రతినిధి మే 14 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలంలో నకిలీ మందులు కల్తీ ఎరువులు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళన చేపట్టారు గురువారం ఈమేరకు స్థానిక వ్యవసాయ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం సంబంధిత ఫర్టిలైజర్ దుకాణం వద్దకు వెళ్లి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు డ్రిప్ ఎరువులో యూరియాని కల్తీ చేసి విక్రయిస్తున్నారని ఇలా చేయడం వల్ల టమాటా పంటకు వైరస్ సోకి పంట నష్టం జరిగిందన్నారు అంతేకాకుండా రాబోయే కాలంలో భూములలో సత్తువ తగ్గి దేనికి పనికి రాకుండా పోతాయని రవి నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ మందులు కల్తీ ఎరువులను విక్రయించే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మండలంలోని రైతులందరం కలిసి జిల్లా స్థాయిలో అధికారులకు తమ గోడును తెలుపుతామని అన్నారు స్పందించిన వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేపట్టారు. నకిలీ మందులు కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు గోదామును తనిఖీ చేసి అందులో ఉన్న ఎరువులు అదేవిధంగా టమాటా పంటకు వేసే పలు రకాల మందులను నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపుతామని తేడా వస్తే లైసెన్సును రద్దు పరుస్తామని ఆయన అన్నారు రైతులు విత్తనాలు ఎరువులు మందులు కొనుగోలు చేస్తే దుకాణదారుల నుంచి కచ్చితంగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు వ్యవసాయ అధికారి కోరిక మేరకు రైతులు తమ ఆందోళనను విరమించారు. న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

## కుటుంబ గణనపై శ్రద్ధ చూపాలి



**చౌడేపల్లి ప్రతినిధి మే 14 రిపబ్లిక్ న్యూస్**
కుటుంబ గణనపై శ్రద్ధ చూపాలని జిల్లా అధికారిని విష్ణు ప్రియ అన్నారు గురువారం మండలంలోని కుటుంబ గణన అధికారులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సాంకేతిక పరంగా ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కారం వైపు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు అనంతరం క్లస్టర్ ప్రకారం అధికారులను కుటుంబ గణనపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి లక్ష్మీపతి తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి సచివాలయ అధికారులు కుటుంబ గనన అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు ఈనెల 15 చివరి అవకాశం.

**బేతంచర్ల ప్రతినిధి, మే 14(రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ప్రవేశం కోరుతూ ఆన్లైన్లో అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి రేపటితో అనగా ఈ నెల 15 తేదీతో సమయం ముగుస్తుందని అదే చివరి తేదీ కావున బేతంచెర్ల మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించుకోగలరని ప్రిన్సిపల్ మరియా దాస్ తెలియజేశారు.




# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంపై కమిషనర్ సీరియస్

**ఆలస్యంగా వచ్చిన 9 మంది సిబ్బందికి వేతన కోత.. శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 14)**
కర్నూలు నగరంలో పారిశుద్ధ్య పనుల్లో అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. 2వ శానిటేషన్ డివిజన్ పరిధిలో మస్టర్ తనిఖీలు నిర్వహించిన ఆయన, 4వ మరియు 5వ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.
విధులకు ఆలస్యంగా హాజరైన 9 మంది సిబ్బందిపై వేతన కోత విధించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి ఒత్తిడులు వచ్చినా పట్టించుకోవద్దని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.
మధ్యాహ్న సమయంలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని హెచ్చరిస్తూ, "మస్టర్ వేసి ఇంటికి వెళ్లిపోతే కఠిన చర్యలు తప్పవు" అని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందికి అధికారుల ఆదేశాలు సక్రమంగా చేరవేయడం బాధ్యత కాదా అంటూ సంబంధిత అధికారులను ప్రశ్నించారు.
రాంబొట్ల గుడి సమీపంలోని తుంగభద్ర తీరంలో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించిన కమిషనర్, మంగళిగేరి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను శుభ్రపరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.
అనంతరం కింగ్ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, వ్యాపారులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, లేకపోతే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. రహదారులపై ఆక్రమణలు లేకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.
ఇక కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను, వెంకటరమణ కాలనీలోని పాత పంప్‌హౌస్ వద్ద ఈ-ఆటో పార్కింగ్ స్థలాన్ని కూడా కమిషనర్ పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, డిఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రాజు, లోకేష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ ను సందర్శించిన న్యూ డెమోక్రసీ నాయకులు

**రిజర్వాయర్ నీళ్లను తాగడానికి భయపడుతున్న ప్రజలు - బాధ్యులైన ఇంజనీరింగ్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలి**





**అనంతపురం / గుంతకల్లు , మే 14,(రిపబ్లిక్ న్యూస్):**
గుంతకల్లు శివారు ప్రాంతంలో ఉన్న ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ ను గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం మున్సిపల్ ఇంజనీర్ ఏఈ హరికృష్ణ , కార్మికులతో కలిసి మాట్లాడారు.

**ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించడంలో మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు వైఫల్యం**

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూమోదీనాబాద్ కు చెందిన రవికుమార్ వ్యక్తిగత కారణాలతో రిజర్వాయర్ లోనికి దూకి ఆత్మహత్య చేసుకోవడం, 20 రోజుల క్రితం ఒక విద్యార్థి ఈతకు వెళ్లి రిజర్వాయర్ లోకి దూకి మరణించారన్నారు. జరిగిన ఈ రెండు సంఘటనల వలన కలుషితమైన రిజర్వాయర్ నీళ్లను ప్రజలు తాగడానికి తీవ్ర భయాందోళన కు గురికావడం జరుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ తమ దృష్టికి రావడంతో ఎస్ ఎస్ ట్యాంక్ రిజర్వాయర్ ను సందర్శించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే మరణాలు జరిగినట్లు తెలుస్తోందన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించడంలో మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు పూర్తి వైఫల్యం చెందినట్లు తెలుస్తోందన్నారు. మున్సిపాలిటీ ద్వారా లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నా.. గత కొన్ని రోజులుగా కలుషితమైన నీళు దుర్వాసనతో కూడిన పాచితో ఉన్న నీళ్లు కొళాయిలకు రావడం జరుగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ఈ నీళ్లను త్రాగడం వలన అనారోగ్య పాలు అవుతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధ పరిపాలన మీద చూపితే ప్రజల అభిమానాన్ని పొందుతారని, లేకపోతే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నదని తెలిపారు. కలుషితమైన నీళ్లను వదలకుండా ఆపి, ప్రజలకు శుద్ధిచేసిన సురక్షితమైన మంచినీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. ఇప్పటికైనా మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ శ్రీనివాస్ విచారణ జరిపి బాధ్యులైన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల పై చట్టపరమైన చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ , కమిటీ సభ్యులు సత్తార్ రామాంజనేయులు , రామ్ దాస్ , భాష , షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# టీజీ కుటుంబంపై ఆరోపణలు అసత్యం

**బైరెడ్డి వ్యాఖ్యలపై క్రిమినల్, సివిల్ డిఫమేషన్ కేసులు వేస్తాం: మంత్రి టీజీ భరత్ గుప్తా**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 14)**
రాజకీయాల్లో టీజీ కుటుంబం మచ్చలేని కుటుంబమని, దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. అమరావతిలోని సచివాలయ పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.
తన తండ్రి టిజి వెంకటేష్ రాజకీయాల్లోకి రాకముందు నుంచే నిజాయితీగా ప్రజాసేవలో ఉన్నారని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా అదే మార్గంలో నడిచారని మంత్రి తెలిపారు. తండ్రిని ఆదర్శంగా తీసుకుని తాను కూడా ప్రజాసేవలోకి వచ్చానన్నారు.
కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను కోట్ల రూపాయలు దోచుకున్నానంటూ చేసిన వ్యాఖ్యలపై క్రిమినల్, సివిల్ డిఫమేషన్ కేసులు వేయబోతున్నట్లు స్పష్టం చేశారు. "నిజాయితీగా పనిచేసే వ్యక్తిపై ఎందుకు మాట్లాడానా అని బైరెడ్డి ఒక రోజు తప్పకుండా ఆలోచించాల్సి వస్తుంది" అని వ్యాఖ్యానించారు.




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, కర్నూలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై సైలెంట్‌గా పనిచేస్తున్న తమపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించబోమన్నారు.
"పేపర్లలో హైలెట్ అవ్వాలనే ఉద్దేశంతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జోకర్‌లా వ్యవహరిస్తున్నారు" అని తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయ ప్రత్యర్థులకు కూడా టీజీ కుటుంబం నిజాయితీపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ఎన్నికల సమయంలో కూడా తమపై అవినీతి ఆరోపణలు ఎవరూ చేయలేదని గుర్తు చేశారు.
బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి రాజకీయంగా సామర్థ్యం ఉంటే 2029 ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుని తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తనపై అనవసర ఆరోపణలు చేసిన వారికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు.
మంత్రి స్థాయిలో తాను ఎప్పుడూ అభివృద్ధి రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చానని, ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేయలేదన్నారు. పార్టీ అధినేత చూపిన క్రమశిక్షణ మార్గంలోనే ముందుకు సాగుతున్నామని మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు.

# లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌తో మీ ఇంటికి రక్షణ

## ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్

**నంద్యాల క్రైం, మే 14, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో దొంగతనాల నివారణకు, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు 'లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్' అనే వినూత్న కార్యక్రమాన్ని రేపటి నుండి నంద్యాల సబ్ డివిజన్‌లో ప్రారంభిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్, ప్రకటించారు. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే సమయంలో దొంగతనాలకు అవకాశం లేకుండా ఈ వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు.





**ఎల్.హెచ్.ఏం.ఎస్ యాప్ వినియోగం, ప్రయోజనాలు**

**యాప్ డౌన్లోడ్:**
ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుండి 'ఎల్.హెచ్.ఏం.ఎస్ ఏపీ పోలీసు యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలి.

**రిక్వెస్ట్ పంపడం:**
మీరు ఇల్లు వదిలి బయటకు వెళ్లేటప్పుడు, ఏ తేదీ నుండి ఏ తేదీ వరకు ఇంటికి తాళం వేసి ఉంటుందో యాప్ ద్వారా 'వాచ్ రిక్వెస్ట్' పంపాలి.

**సిసిటివి ఏర్పాటు:**
మీ రిక్వెస్ట్ అందిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి సిబ్బంది మిమ్మల్ని సంప్రదించి, మీ ఇంటి వద్ద ఉచితంగా అధునాతన సిసిటివి కెమెరాను ఏర్పాటు చేస్తారు.

**లైవ్ మానిటరింగ్:**
ఈ కెమెరాలు మోషన్ డిటెక్షన్ సెన్సార్లతో పనిచేస్తాయి. ఇంటి వద్ద ఏ చిన్న అలజడి జరిగిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వెళ్తుంది, తద్వారా పోలీసులు తక్షణమే స్పందించి దొంగతనాలను అరికడతారు.

వాట్సాప్ ద్వారా రిక్వెస్ట్: యాప్ అందుబాటులో లేని వారు పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154877890 కు సమాచారం అందించవచ్చు. అలాగే 'మనమిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా రిక్వెస్ట్ పంపవచ్చు.

**ముఖ్య సూచనలు:**
ప్రస్తుతం మా వద్ద పరిమిత సంఖ్యలో కెమెరాలు ఉన్నందున, ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రజలు తమ ఇళ్ల వద్ద సొంతంగా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వీలైతే తలుపులకు మోషన్ సెన్సార్ అలారమ్స్ అమర్చుకోవాలని సూచించారు. బయట ఊళ్లకు వెళ్లేటప్పుడు విలువైన నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా నమ్మకస్తుల వద్ద లేదా బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలని కోరారు. నంద్యాల పట్టణ, శివారు ప్రాంతాల ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసులకు సహకరించాలని అడిషనల్ ఎస్పీ విజ్ఞప్తి చేశారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా కి ఘన స్వాగతం పలికిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివనరసింహారెడ్డి







**కల్లూరు ప్రతినిధి, మే 14(రిపబ్లిక్ న్యూస్)**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రామభూపాల్ రెడ్డి గారి స్వగృహానికి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివనరసింహారెడ్డి శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాటసాని శివనరసింహారెడ్డి మాట్లాడుతూ.. తాము కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లిన కారణంగా కర్నూలు సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు బాలాంజనేయులు (బాలు)పై అక్రమ కేసులకు నిరసనగా నిర్వహించిన ర్యాలీలో ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయామని, అయితే ఫోన్ ద్వారా పరామర్శించి పూర్తి మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తను వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారని, ఖాకీ చొక్కాలు వేసుకుని పచ్చ చొక్కాల్లా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. టిడిపి నాయకులకు తొత్తులుగా వ్యవహరించే అధికారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోలికి ఎవరైనా వస్తే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు కదిలివస్తాయని స్పష్టం చేశారు. అనంతరం జక్కంపూడి రాజా గారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టడం, ఆర్థికంగా మరియు రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయడమే లక్ష్యంగా పని చేస్తోందని విమర్శించారు...కర్నూలు టౌన్‌లో బడుగు బలహీన వర్గాలకు చెందిన యువ నాయకుడు బాలు ఎదుగుదలను చూసి భయపడుతున్నారని, ఈ ఘటనతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై మరియు జగన్మోహన్ రెడ్డి పై వారికి ఎంత భయం ఉందో అర్థమవుతోందన్నారు.. కొంతమంది పోలీస్ అధికారులు ఖాకీ చొక్కాలు వేసుకున్నా, టిడిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు..దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి లోకేష్ "రెడ్ బుక్" రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారని, అలాంటి ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు..బాలు పై కేసులు పెట్టి సంబరపడుతున్నారని, కానీ ఆ బాధ ఎక్కువ కాలం నిలవదని అన్నారు.

ఇక త్రీ టౌన్ సీఐ శేషయ్యపై కూడా తీవ్ర విమర్శలు చేస్తూ, గతంలో వైయస్సార్సీపీ టికెట్ కోసం తిరిగిన వ్యక్తి ఇప్పుడు టిడిపి పక్షాన చేరి భూసెటిల్మెంట్లు, మట్కా దందాల కోసం పోస్టింగ్ తెచ్చుకున్నారని ఆరోపించారు..చివరగా పోలీస్ అధికారులకు సూచిస్తూ.. ఎవరి మాటలు విని రెచ్చిపోవద్దని, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురైతే టిడిపి నేతలు అండగా నిలుస్తారా అని ఆలోచించాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కార్యకర్తకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని, బాలు ఘటన మాదిరిగా ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు కదిలివస్తాయని జక్కంపూడి రాజా గారు పేర్కొన్నారు.

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

**మానవత్వం చాటుకున్న ఏడీసీసీ చైర్మన్ కేశవరెడ్డి**

**అనంతపురం / శింగనమల, మే 14,(రిపబ్లిక్ న్యూస్):**
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం బుదేడు గ్రామానికి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని ఆరా తీసి, రాజేష్ మెరుగైన వైద్యం కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు కేశవరెడ్డి సేవా భావాన్ని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స చేయించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఆయన అందించిన సహాయం ఎంతో ఊరటనిచ్చిందన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు.




ఈ సందర్భంగా ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత. ఆపదలో ఉన్నవారికి తోడుగా ఉండటం మన కర్తవ్యం. నిరుపేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు దూరం కాకూడదు. ప్రజల సమస్యలు తెలుసుకుని తన వంతుగా సహాయం అందించానని తెలియజేశారు.

ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకుడు కేశవరెడ్డి అని స్థానికులు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# మహా "నందీ" శ్వరుడికి ప్రదోషకాల అభిషేకం

**మహానంది, మే,14,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలోని మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా ఉన్న శ్రీ నందీశ్వర స్వామికి , వైశాఖ బహుళ త్రయోదశి, మహాప్రదోషం సందర్భంగా గురువారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర్ అవధాని ,ఆలయ అర్చకులు మూలస్థానం సుబ్బయ్య శర్మ, రఘు శర్మ, తదితర బృందం ముందుగా గణపతి పూజ, పీఠార్చన, ద్రవ్య పూజలు చేశారు. నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






# బాలాజీ గ్యాస్ ఏజెన్సీపై అధికారుల తనిఖీ





**బనగానపల్లె మే 14 రిపబ్లిక్ (న్యూస్)**
బనగానపల్లె పట్టణం లోని బాలాజీ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై జిల్లా అధికారులు కొరడా ఝుళిపించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల మొబైల్స్‌కు ఓటీపీలు వస్తున్నా... సిలిండర్లు మాత్రం డెలివరీ కాకపోవడంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన జిల్లా సేల్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు బాలాజీ గ్యాస్ ఏజెన్సీ ఆఫీసు, గోడౌన్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. జిల్లా సేల్స్ ఆఫీసర్ రవిబాబు మాట్లాడుతూ రికార్డుల్లో 490 సిలిండర్లు ఉన్నట్లు చూపించగా.. వాస్తవానికి గోడౌన్‌లో కేవలం 11 సిలిండర్లు మాత్రమే ఉండటంతో అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. సిలిండర్లు భారీ స్థాయిలో పక్కదారి పట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు.. ఏజెన్సీ పరిధిలోని సుమారు 9000 గ్యాస్ కనెక్షన్లను వెంటనే అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడిన బాలాజీ గ్యాస్ ఏజెన్సీపై '6ఏ' కేసు నమోదు చేసినట్లు డిస్ట్రిక్ట్ సేల్స్ ఆఫీసర్ వెల్లడించారు. వినియోగదారులకు అందాల్సిన గ్యాస్‌ను పక్కదారి పట్టిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆర్డిఓ నరేంద్రనాథ్ రెడ్డితో పాటు ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్వో పాల్గొన్నారు

# పంచాయతీల వారీగా జన గణన పై సమీక్ష సమావేశం, -తాసిల్దార్ యామిని రెడ్డి.




**రైల్వే కోడూరు మే 14 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన కార్యక్రమం పై పంచాయతీల వారీగా సమీక్ష గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో అన్ని పంచాయతీల అధికారులతో నిర్వహించడం జరిగినది,జనగణనపై సమీక్షా పంచాయతీల వారీగా సంబంధిత పంచాయితీ అధికారులతో మాట్లాడుతూ వారి నుంచి వారి నుంచి సేకరించిన వివరాలను అడిగి ఎంతవరకు ఈ ప్రక్రియ కొనసాగిందో ఏ దశలో ఉన్నదో తెలుసుకున్నారు, జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తాసిల్దార్ సూచించారు. ప్రతి గ్రామంలో వివరాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. జనగణన కార్యక్రమ విషయం అధికారులు నిర్లక్ష్యం వహించిన గైర్హాజరైన శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని అధికారులందరూ చిత్తశుద్ధితో ప్రభుత్వం అప్పగించిన పనిని పూర్తి చేయాలని వారికి హితువు పలికారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి ఎంపీడీవో ఎం.వి.ఎన్ రాజేంద్ర, మండల సర్వేయర్ నాగలక్ష్మి, వీఆర్వోలు, షేక్ భాను శంకర్ అంబారపు శ్రీనివాసులు రాంబాబు ఓబులవారిపల్లి పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, తదితర పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ అధికారులు మండల స్థాయి అధికారులు కార్యక్రమాలు పాల్గొనడం జరిగింది.

# కట్టపుట్టాలమ్మ తల్లి అభిషేకంలో రామిరెడ్డి ధ్వజా రెడ్డి



**రైల్వే కోడూరు మే 14 రిపబ్లిక్ న్యూస్.** గొప్ప శక్తి మహిమ కలిగిన కటపటలమ్మ తల్లి గుడిలో జరిగిన అభిషేక కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, రైల్వే కోడూరు మండల వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పాల్గొన్నారు, రైల్వే కోడూరు రంగనాయకులపేటకు చెందిన లక్ష్మీపతి కట్టపట్టాలమ్మకు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆయన ఆహ్వానం మేరకు ఈ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు, ఓబులవారిపల్లి మండలం మంగంపేటలో వెలసిన కట్ట పుట్టాలమ్మ తల్లి గుడిలో నిర్వహించిన కట్టపుట్టాలమ్మ తల్లి అభిషేక కార్యక్రమంలో రామిరెడ్డి ప్రజారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు గుడి పూజారులు ఆయనను ఆశీర్వదించి ప్రసాదం అందించడం జరిగినది,ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్వీ రమణ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రమణరెడ్డి, అనంతరాజుపేటకు చెందిన మణి , షఫీ, కంభం శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంధకారంలో

## ఆర్ఎస్ రంగాపురం బస్టాండ్

- విద్యుత్ లేక వాహనదారులు, ప్రజల అవస్థలు
- సంవత్సరాలు గడిచిన విద్యుత్ స్తంభాలకు పవర్ సప్లై ఇవ్వలేదు
- కరెంటు లేక వాహనదారు లు, ప్రజలు ఇబ్బందులు
- రాత్రిపూట ఎక్కువగా యాక్సిడెంట్లు అవుతున్న వైనం..!
- సంబంధిత అధికారులు ఎన్ హెచ్ 340 బి రంగాపురం బస్టాండులో ఉన్న విద్యుత్ స్తంభాలకు పవర్ సప్లై ఇవ్వాలి - గ్రామస్తులు,వాహనదారుల విజ్ఞప్తి



**బేతంచెర్ల ప్రతినిధి,మే 14(రిపబ్లిక్ న్యూస్)**బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామం లోని బస్టాండ్ లో రాత్రి అయితే అంధకారంలో ఉంటుందని గ్రామస్తులు, వాహనదారులు గురువారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ. మా గ్రామం లోని బస్టాండ్ లో NH 340 B రోడ్డు వేశారని, అందులోని విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సప్లై ఇవ్వలేదని వారు వాపోయారు. సంవత్సరాలు గడిచిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఏర్పాటు చేయకపోవడంతో, నిత్యం యాక్సిడెంట్లు జరుగు తున్నాయని వారు భయాందోళన చెందుతున్నారు. రాత్రి వేళ రోడ్డుపైకి వెళ్లాలంటే , కటిక చీకటి ఉందని, ఏ వైపు ప్రమాదం జరుగుతుందో అని భయం భయంగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి రంగాపురం బస్టాండులోని విద్యుత్ స్తంభాలకు పవర్ సప్లైన్ ఇయ్యాలని వాహనదారులు,గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

# తెలంగాణ లో బహుజన రాజ్యాధికారం సాధిస్తాం

### ఛీఫ్ సెక్టార్ కో ఆర్డినేటర్ అతర్ సింగ్ రావు

**కరీంనగర్ :- మే 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ లో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని బీఎస్పీ ఛీఫ్ సెక్టార్ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు అన్నారు . ఈ రోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన జోన్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అధ్యక్షతన జరిగినది . ముందుగా అతర్ సింగ్ రావు గారు మహానీయుల చిత్రపటాలకు పూల తో నివాళు లు అర్పించి నాలుగు పార్లమెంట్ ల నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి గారి ఆదేశాల మేరకు తెలంగాణ లో బహుజన్ సమాజ్ పార్టీ ని బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. బహుజన ఉద్యమ పితామహులు మహాత్మా పూలే, సాహూ మహారాజ్ , బాబాసాహేబ్ అంబేద్కర్ ల సిద్ధాంతాలను ప్రజలకు చెప్పి అమ్ముడుపోని సమాజం ను తయారు చేసి బెహన్ జీ మాయావతి గారి నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని అన్నారు . ఉత్తర్ ప్రదేశ్ లో బెహన్ జీ గారు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో బహుజన సమాజం మీద దాడులను అరికట్టి నేరాలను నియంత్రించి సమాజంలో ఉక్కు మహిళా గా చరిత్ర లో నిలిచిపోయింది. 14 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారు అని అన్నారు . బిఎస్పీ పార్టీ ని అన్ని పార్టీ. లు నకలు కొడుతున్నాయి అన్నారు. లక్నో లో బాబాసాహేబ్ అంబేద్కర్ పూలే విగ్రహాలను వ్యతిరేకిస్తున్న పార్టీ లు చైనా నుండి లక్షల కోట్లు ఖర్చు పెట్టి సర్దార్ పటేల్ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఈ మనువాద మీడియా మన



ఉద్యమం మీద వ్యతిరేక వార్తాలను సృష్టిస్తుందని విమర్శించారు. అనంతరం అన్ని జిల్లా కమిటీ లను అసెంబ్లీ కమిటీ లను సమీక్షిస్తూ సరైన కారణం లేకుండా హజరు కాని ఒక జిల్లా కమిటీ ని ఒక అసెంబ్లీ కమిటీ ని రద్దు చేశారు. ఈ సమావేశంలో మరో ఛీఫ్ సెక్టార్ కో ఆర్డినేటర్ సురేష్ ఆర్య మాట్లాడుతూ దేశం లో వెనుకబడిన బిసి కులాలకు జనాభా దామాషా న రాజ్యాధికారం లభించాలంటే బిఎస్పీ తోనే సాధ్యమని అన్నారు . వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ బిజెపి పార్టీలు అనాది నుంచి మోసం చేస్తున్నాయని అన్నారు.

### బండి సంజయ్ కోడుకు ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు ?

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు ను పోక్సో కేసు లో ఎందుకు అరెస్ట్ చేయలేదు అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాహీమ్ శేఖర్ అన్నారు . పోలీసులు చట్టప్రకారం పని చేయాలి అన్నారు. ఈ రాష్ట్రంలో తొంబై శాతం ప్రభుత్వ పాఠశాలలలో బాలికలకు మూత్రశాలలు లేవన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం కి పేద బాలికల పట్ల





చిత్త శుద్ధి లేదన్నారు. అదేవిధంగా బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ లో బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల పై హత్యలు , మానబంగాలు జరగడానికి కారణం బహుజనులకు రాజ్యాధికారం లేకపోవడమే అన్నారు . ఈ సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ బొయిని చంద్ర శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ బిసి సమాజం పూలే అంబేద్కర్ గార్ల సిద్ధాంతాలను ఆచరిస్తూ రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ ఎనగందుల వెంకన్న , జోన్ ఇంచార్జ్ లు గైని గంగాధర్, కల్లెపెల్లి రాజేందర్ , పల్లే ప్రశాంత్ గౌడ్ , జిల్లా అధ్యక్షుడు నల్లా శ్రీనివాస్ , నాలుగు పార్లమెంట్ ఇంచార్జ్ లు , తొమ్మిది జిల్లాల అధ్యక్షులు అసెంబ్లీ ల ఇంచార్జ్ లు అసెంబ్లీ కమిటీ ల వారు హజరయ్యారు.

# నిబంధనలకు నీళ్లు

## ముగ్గురాయి తరలింపులో నిర్లక్ష్యం.

**రైల్వే కోడూరు మే 14 రిపబ్లిక్ న్యూస్.**

ముగ్గురాయికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఓబులవారిపల్లి మండలంలోని మంగపేట ఏపీఎండీసీ గనుల నుంచి వెలికితీసిన ముగ్గురాయిని విదేశీ ఎగుమతులకు,మరియు స్థానిక మిల్లులకు తరలిస్తున్న సమయంలో భారీ వాహనాలు భద్రతా నిబంధనలు పాటించకుండా వాటిని తుంగలో తొక్కి భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించకపోవడం పట్ల ద్విచక్ర మరియు భారీ వాహనదారులు, ప్రయాణికులు, ముగ్గురాయి తరలింపు విధానంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,

భారీ టిప్పర్లు లారీలకు వెనుక వైపున రక్షణ డోర్లు లేకుండా అధిక వేగంతో జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో ముగ్గురాయి ఎగిరి కింద పడే ప్రమాదం ఉందని అందువల్ల వాటికి పైకప్పు రక్షణగా వేయాల్సింది పోయి ఓపెన్ గా అధిక లోడుతో ముగ్గురాయిని తరలించడం ప్రమాదమని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పైకప్పు లేకుండా లేకుండా, అధిక లోడుతో రాయిని తరలించడం వల్ల కడపచెన్నై జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు చెబుతున్నారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో లారీల నుంచి రాళ్లు, దుమ్ము ఎగసిపడటంతో ఎదురుగా మరియు వెనుక వైపున వస్తున్న వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.



ముఖ్యంగా అధికంగా లేచే దుమ్ము వాహనదారుల కళ్లలో పడటంతో కొంతసేపు చూపు మందగించి, ప్రమాదాలకు దారితీస్తోందని ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ ప్రాంతంలో జరుగుతున్న అనేక రోడ్డు ప్రమాదాలకు ఇదే ప్రధాన కారణం ప్రయాణికులు వాహనదారులు పేర్కొన్నారు.

అలాగే భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్లు మరియు అకాల వర్షం గుంతలమయంగా మారిపోయాయని, రాత్రి వేళల్లో ఆ గుంతల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని స్థానికులు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, మరియు ఏపీఎండీసీ యాజమాన్యం స్పందించి భద్రతా



చర్యలు పాటించకుండా వాహనాలను నడుపుతున్న వాహన యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని, అన్ని విషయాలలో భద్రతా చర్యలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రాళ్లు తరలించే వాహనాలకు తప్పనిసరిగా డోర్లు, కవర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై దుమ్ము నియంత్రణకు ప్రతిరోజూ నీరు చల్లే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ

**విజయవాడ, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**



పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం' అని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత కోరినా అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కృష్ణలంక, రాణిగారితోటలోని అన్న క్యాంటీన్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకున్న మంత్రి.. అందరితో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు. అనంతరం క్యాంటీన్లలో ప్లేట్లు శుభ్రపరిచే విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ వంటి సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలను నేరుగా అడిగి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'అన్న క్యాంటీన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. వారానికి ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్తగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఎండిపోతున్న పండ్ల తోట రైతులను తక్షణమే ఆదుకోవాలి

### సిపిఐ రైతు సంఘం నాయకుల డిమాండ్

**అనంతపురం / శింగనమల, మే 14,(రిపబ్లిక్ న్యూస్):**

బోరు బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న చీని, పండ్ల తోట రైతులు తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో ఎండిపోయిన చీని చెట్ల రైతులు భాస్కర్ నాయక్, తిరుపాల్ నాయక్, నాగ ముని, పండ్లతోటలను శింగనమల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ తదితరులు కలిసి పరిశీలించారు.

**రక్షకతడులు అందిస్తున్నా చెట్లు బ్రతికే పరిస్థితి లేదు**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శింగనమల, తాడిపత్రి నియోజకవర్గ ప్రాంతాల్లో దాదాపుగా ముప్పై గ్రామాలలో రెండు వేల ఎకరాల్లో చేతికొచ్చిన చీని పంట నిట్ట నిలువుగా ఎండిపోయిందనే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పండ్ల తోట రైతుల పరిస్థితి



ఎంత దారుణంగా ఉందో ఒకసారి పాలకులు, అధికారులు ఆలోచించాలన్నారు. వందలాది మంది రైతులు ఆశతో ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని వేలాది రూపాయలు ఖర్చుపెట్టి తెప్పించుకుని రక్షక తడులు అందిస్తున్నా కూడా చెట్లు ఏమాత్రం బ్రతికే పరిస్థితి లేదన్నారు. ఇంత జరుగుతున్న ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించిన పాపాన పోలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా చాలామంది రైతుల బోరుబావులు ఎండిపోతున్నాయని, ప్రత్యామ్నాయంగా రక్షకతాడులు అందించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమను ఆదుకోవాలని జిల్లా అధికారులకి పలుమార్లు అర్జీలు సమర్పించుకున్న కూడా ఫలితం ఏమాత్రం కనిపించడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా వ్యాప్తంగా ఏఏ పంటలు ఎండిపోతున్నాయి, ఎన్ని బోరు బావులు ఎండిపోతున్నాయి వాటి నివేదికన జిల్లా స్థాయి అధికారులకు అందించి వాటికి పంట నష్ట పరిహారం అందించడానికి ప్రణాళికలను రూపొంది తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం పండ్ల తోట రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చీని పండ్ల తోట రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అయితే ఉచితంగా ట్యాంకర్ల ద్వారా రక్షకతడులు అందించి చీని పండ్లతోట రైతులను కాపాడాలన్నారు. జలసిరి ద్వారా ఉచితంగా బోర్లు వేసి, పండించిన పంటలకు కనీస మద్దతు ధరలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. అరకొరగా పండిన చీని రైతులను మార్కెట్ లో దళారులు, వ్యాపారులు ఇద్దరు కుమ్మక్కై సరైన ధర కల్పించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు.

అందుకోసం కోల్డ్ స్టోరేజ్ లో ఏర్పాటు చేయాలని, సకాలంలో బిందు తుంపర్ సేద్య పరికరాలు రైతులకు అందించాలి, స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని వారు కోరారు. ఈనెల 18 న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసీమ,ల్లో వర్షాలు

### 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం

**విశాఖపట్నం, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**



నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.

--------------

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం



నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చుంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్దరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

## చంద్రబాబు బాటలో ఎపి మంత్రులు

**• కాన్వాయ్‌లో కార్లు తగ్గించుకున్న అమాత్యులు**

**అమరావతి,మే14:**అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన పొదుపు సూత్రాలను ఏపీ మంత్రులు పాటిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తరహాలోనే మంత్రులు కాన్వాయ్‌ను కుదించుకుంటున్నారు. ఈరోజు(గురువారం) ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం లేకుండా విందుకు వచ్చారు. అలాగే మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు.. ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. మంత్రి నారాయణ కూడా కాన్వాయ్‌ను కుదించుకున్నారు. గతంలో మంత్రి నారాయణ కారుతో పాటు కాన్వాయ్‌లో మరో నాలుగు వాహనాలు ఉండేవి. ప్రస్తుతం వాహన శ్రేణిలోని రెండు వాహనాలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మంత్రి నారాయణ కాన్వాయ్ 50 శాతం తగ్గగా.. కేవలం రెండు వాహనాలతోనే సీఎం క్యాంపు ఆఫీసుకు మంత్రి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు వాహనశ్రేణిని తొమ్మిది వాహనాల నుంచి నాలుగుకు కుదించారు. సీఎం వాహనాలు 50 శాతం కుదించడంతో ఆయన భద్రత చూసే ఎన్ఎస్‌జీ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇకపై ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ.. సీఎం కాన్వాయ్‌లో బస్సులోనే వెనుక వెళ్లనుంది. మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్ సగానికి కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత ఉండటంతో లోకేశ్ కాన్వాయ్‌లో మొత్తం నాలుగు వాహనాలు ఉండగా... వాహనాలు కుదించడంతో ఇక కాన్వాయ్‌లో రెండు వాహనాలు ఉండనున్నాయి. దీన్ని నేటి నుంచే అమలు చేయాలని నిర్ణయించారు.

## జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

**• తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు • ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

## 'నీట'ముంచారు




విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్(ఎన్ఈఈటి) పరీక్షపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. "ఒకే పరీక్ష-ఒకే దేశం-ఒకే మెరిట్" అంటూ కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసిన విధానం చివరకు ఇరవై రెండు లక్షల మంది భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టింది. ఈ కుంభకోణంలో అత్యంత ఆందోళనకర అంశం పేపర్ లీక్ కంటే, దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి. కేంద్రీకృత విధానాన్ని బలవంతంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన సర్కార్, భద్రతా ప్రమాణాలు, పారదర్శకత, పరీక్షా నిర్వహణలో కనీస బాధ్యతను కూడా నిలబెట్టుకోలేక పోయింది. లీకేజీలపై ముందస్తు హెచ్చరికలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధ్యతారాహిత్యం. ఘటన తర్వాత కూడా స్పష్టమైన సమాధానాలివ్వక పోవడం, దీన్నిసాధారణ వైఫల్యం లా చూపించడం, సమస్య తీవ్రతను తగ్గించి చూపే ప్రయత్నం చేయడం శోచనీయం. ఈ వ్యవహారంపై కేంద్ర విద్యామంత్రులు గానీ, ప్రధానిగానీ ఇప్పటివరకు స్పందించలేదు.వైద్య విద్యలో ప్రవేశం కోసం మే 3న జరిగిన నీట్ పరీక్ష వెనక విద్యార్థుల సంవత్సరాల శ్రమ దాగుంది. ఎన్నో నిద్రలేని రాత్రులు, వారి మీద తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు, కుటుంబాల త్యాగాలు ఉన్నాయి. కానీ, ఈ శ్రమంతా ఒక్కరోజులోనే బూడిదలో పోసిన పన్నీరు అయింది. ప్రశ్నపత్రాల లీకేజీ, అక్రమాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) మాత్రం ప్రవేశ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. పరీక్ష వ్యవస్థ పేపర్‌లీక్‌ల మాఫియాల చేతిలో బందీ అయితే ప్రభుత్వం ఏం చేస్తున్నదనేదే ఇక్కడ ప్రశ్న. అసలు అధికార యంత్రాంగం పర్యవేక్షణ ఉందా ఇదే కాదు, గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు సాధారణ వార్తలుగా మారిపోయాయి. నీట్-యూజీ 2024లో బీహార్‌లో జరిగిన లీక్ కేసులో విద్యార్థులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాలు, అధికార యంత్రాంగంతో సంబంధాలున్న వ్యక్తులు అరెస్టయ్యారు. సీబీఐ దర్యాప్తులో అంతరాష్ట్ర ముఠాలు పనిచేసినట్లు బయటపడింది. తాజాగా రాజస్థాన్ ఘటనలో బీజేపీకి సంబంధికుడిని నిందితుడిగా అరెస్టు చేశారు.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచే ఇలాంటి లీక్ వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయి. బీహార్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో పరీక్షా మాఫియాలు రాజకీయ ఆశ్రయం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో పనిచేయలేవు! పలు దర్యాప్తుల్లో అధికార వర్గాలకు దగ్గరగా ఉన్న వ్యక్తుల పేర్లు వినిపించడం యాదృచ్ఛికమేమీ కాదు. ఈ ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పకుండా తప్పించుకోవడం సమంజసం కాదు. ఇందులో మరో విఫలపాత్ర ఎన్‌టిఎది. పరీక్ష నిర్వహణ దీనికి అప్పగించినప్పటి నుంచే పారదర్శకత, విశ్వసనీయతపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటోంది.

## వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

**శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ**

**ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్**



**న్యూఢిల్లీ,మే14:**ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు. సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలు పెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయని కోహ్లీ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. నా ఆటపై నమ్మకం పెట్టుకున్నా. ఎక్కువగా బౌండరీలు కొట్టేందుకు చూశా. ఖాళీల్లో బంతిని పంపా. అలాగే ఎప్పుడు సిక్స్‌లు కొట్టాలనే దానిపైనా స్పష్టతతో ఉన్నా. మ్యాచ్‌లో ఎప్పుడూ వెనకబడిపోకుండా ఉండేందుకు సింగిల్స్, డబుల్స్ పైనా దృష్టిపెట్టా. ఈ విషయాలు నన్ను సంతోషపెట్టాయి. రికార్డులను బ్రేక్ చేయడం సంగతి అటుంచితే.. నాకు ఆడటం ఇష్టం. నా మనసులోని భావం అదే. ఈ స్థాయిలో ఆడడమే ఎంతో గౌరవం. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. క్రికెట్‌పై నాకున్న ప్రేమ అది. మైదానంలోకి దిగితే మనసంతా అక్కడే ఉండిపోతుంది. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా. దేవుడి దయ వల్ల మంచి ఇన్నింగ్స్ ఆడగలిగా. అందుకు ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటా అని కోహ్లీ వెల్లడించాడు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**ఈసీఐ నీట్ శిక్షణలో ఎన్నికల అధికారులకు సమగ్ర మార్గనిర్దేశనం**



**నంద్యాల బ్యూరో, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుండి నిర్వహించిన ఈసీఐ నీట్ ట్రైనింగ్ ఎన్నికల వీడియో కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ భారతి, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీష్ గార్గ్, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ సంజయ్ కుమార్, డైరెక్టర్ జనరల్ (ఐటీ) డా. సీమా ఖన్నా పాల్గొని అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిఆర్ఓ రామునాయక్, ఎన్నికల విభాగ అధికారులు, సిబ్బంది తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కీలకమని పేర్కొన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రింటింగ్, ఫారాల పంపిణీ, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ వంటి మూడు ప్రధాన దశలను వివరించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధీకరణకు ముందు ఈ-రోల్ ఫ్రీజ్ చేసే విధానం, అనంతరం ప్రీ-డ్రాఫ్ట్ మరియు పోస్ట్-డ్రాఫ్ట్ దశల్లో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయి అధికారులు బి ఎల్ ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడం, ఆన్‌లైన్ మాడ్యూల్స్ ద్వారా డ్రాఫ్ట్ రోల్ నవీకరణ చేపట్టే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మూడో దశలో ముసాయిదా ఈ-రోల్ ప్రచురణ, సాధారణ నోటీసుల జారీ, ఈఆర్వో ల విచారణలు పూర్తి చేసి తుది ఓటరు జాబితా రూపొందించనున్నట్లు తెలిపారు. రా×= ప్రక్రియను సమన్వయంతో నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా చర్యలను కూడా సమావేశంలో వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు లేదా జాబితాలో పేర్లు నమోదుకాని వ్యక్తులు సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ధృవీకరణ అనంతరం తిరిగి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఓటరు జాబితాపై వచ్చే అభ్యంతరాలు, అప్పీళ్ల పరిష్కారానికి సంబంధించి మొదటి అప్పీల్‌ను జిల్లా ఎన్నికల అధికారి డీఈవో జిల్లా కలెక్టర్ వద్ద, రెండో అప్పీల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈఓ ఆంధ్రప్రదేశ్ వద్ద పరిష్కరించే విధానాన్ని సమావేశంలో వివరించారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పనిచేయాలి

**పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం**

**జిల్లాలో 100 శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలి**

**గ్రామాల్లో నీటి వనరుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి**

**"స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలి**

**పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచాలి**

**స్వచ్ఛ రథాల ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ వేగవంతం**




**నంద్యాల బ్యూరో, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల, గ్రామ స్థాయి స్పెషల్ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ప్రజాభిప్రాయ సర్వేలు, మరుగుదొడ్ల నిర్మాణం మరియు ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వేసవిలో 44-45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో నీటి వనరులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, బోర్‌వెల్స్, పైప్‌లైన్ల పరిస్థితిని స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. క్లోరినేషన్ ప్రక్రియను అధికారులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో 100 శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, మురుగునీరు కలిసే పరిస్థితులు ఏర్పడి డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో నీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ నిర్వహించిన తేదీలను స్పష్టంగా బోర్డులపై ప్రదర్శించాలని, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు. నీటి వనరుల పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణలో కేవలం యాప్‌లలో ఫోటోలు అప్‌లోడ్ చేయడం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు కనిపించేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే "సాసా - స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. రాష్ట్ర ర్యాంకింగ్స్‌లో లిక్విడ్ మరియు ఫీకల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అంశాల్లో జిల్లా వెనుకబడిందని పేర్కొంటూ పరిస్థితిని మెరుగుపరచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించేందుకు "స్వచ్ఛ పదం" కార్యక్రమాన్ని ప్రతి బుధవారం తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా యాగంటి, మహానంది, ఓంకారం, శ్రీశైలం, నందవరం, అహోబిలం, ఆత్మకూరు వంటి పర్యాటక మరియు ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పీడీఎస్ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లను ఇప్పుడు "స్వచ్ఛ రథాలుగా" వినియోగిస్తూ గ్రామాల్లో చెత్త సేకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలు ఇంటి వద్ద ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే వాటికి బదులుగా అవసరమైన వస్తువులు అందించే విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మే 18 నుండి 25 వరకు జరిగే ప్రజాభిప్రాయ సర్వేలో స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చిందా, ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతుందా, వారానికి కనీసం రెండు సార్లు చెత్తను తీసుకెళ్తున్నారా వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం ఆవాస్ యోజన కింద జిల్లాలో దాదాపు 36 వేల ఇళ్లు పూర్తయినా, అందులో సుమారు 4,500 ఇళ్లకు మరుగుదొడ్లు లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మండలం, గ్రామంలో అవసరమైన టాయిలెట్ల వివరాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపాలని స్పెషల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మంజూరైన 561 టాయిలెట్లలో మిగిలిన 149 నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని, శానిటేషన్, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ, ఆరోగ్యం, విద్య వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ నిధులను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక సేవల విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే జిల్లా ర్యాంకులు మరియు అధికారుల పనితీరు నిర్ణయించబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి కార్పొరేట్ సహకారం అభినందనీయం

**సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో నూతన మరుగుదొడ్ల సముదాయం ప్రారంభం -విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం : కలెక్టర్ రాజకుమారి**








**నంద్యాల బ్యూరో, మే 14( రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ కళాశాల బాలుర హాస్టల్ -1 మరియు 2లకు నూతనంగా నిర్మించిన మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన పారిశుధ్య వాతావరణం అందించాలనే లక్ష్యంతో ఈ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ది రామ్‌కో సిమెంట్స్ లిమిటెడ్, కొలిమిగుండ్ల యూనిట్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా రూ. 14.53 లక్షల వ్యయంతో ఈ మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిర్మాణం ద్వారా హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన మరియు నాణ్యమైన పారిశుధ్య వసతులు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి దోహదపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం తదితర రంగాల్లో సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో సిమెంట్స్ కొలిమిగుండ్ల యూనిట్ హెడ్ మీనాక్షి సుందరం, ప్రెసిడెంట్ (అడ్మినిస్ట్రేషన్) ఎస్. రామరాజ్, జనరల్ మేనేజర్ ప్రభాకర్, ఏజీఎం శోభన్ కుమార్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మేనేజర్ శ్రీనాగరాజు, జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారత అధికారి చింతామణి, కళాశాల వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు రామ్‌కో సిమెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో ఈనెల 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎమ్మెల్యే అఖిలప్రియతో కలిసి ప్రజా వినతులు స్వీకరించనున్న కలెక్టర్**

**"వన్ మంత్ ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం**

**మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజా సమస్యలపై అధికారుల సమీక్ష**



**నంద్యాల బ్యూరో, మే 14 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో ఈనెల 15వ తేదీన ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ అర్జీలు అందజేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో లక్ష్యాలను అధిగమించాలి : కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**డ్రిప్ ఇరిగేషన్ విస్తరణ, పండ్ల తోటల ప్రోత్సాహంపై దృష్టి రైతులకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందించాలని అధికారులకు ఆదేశం**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 14)**జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీ ఎఫ్ఆర్‌లో రైతుల నమోదును మరింత పెంచడంతో పాటు, ఏపీఎంఎస్ రైతు ఐడీల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు ఏపీఎంఎస్ ఐడీలు పొందడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, సబ్సిడీలు, సేవలను సులభంగా పొందగలరని తెలిపారు. జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతులందరికీ త్వరితగతిన ఐడీలు నమోదు చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు..ఎం ఐ డి హెచ్ పథకం కింద కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, రిటైల్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు పండించిన ఉత్పత్తులకు నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడితే వారికి మంచి ధరలు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి, ఏడి హార్టికల్చర్ రాజాకృష్ణారెడ్డి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్, సీపీఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు న్యాయ సేవలు

**మంజూరైన 96 కొత్త కోర్టులు త్వరగా పనిచేసేలా చూడండి**

**జీపీ, ఏజీపీ ల ఖాళీల భర్తీ**

**న్యాయ శాఖ సమీక్షలో మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**అమరావతి మే14( రిపబ్లిక్ న్యూస్) :**
న్యాయవ్యవస్థ సేవలను మరింత సునాయసంగా ప్రజలు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో భాగంగా చట్టాలపై, వాటిని వినియోగించడంపై ప్రజలలో చైతన్యం, అవగాహన కల్పించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి వెలగపూడి సచివాలయంలోని న్యాయ, మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీలో న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, అధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ న్యాయ సేవలను క్షేత్రస్థాయికి చేర్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాలు,సదస్సులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న అర్హులందరికీ లీగల్ ఎయిడ్ సమకూర్చడానికి కృషి చేయాలని అన్నారు. సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 2026-27 లో 96 క్రొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటు ను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇప్పటికే కొత్త కోర్టుల ప్రారంభోత్సవాలు జరిగాయని, వాటిని త్వరగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**జీపీ, ఏజీపీ ల ఖాళీలను భర్తీ చేయండి**
రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయ స్థానాల్లో ఖాళీగా ఉన్న జీపీ, ఏజీపీ ల పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని న్యాయశాఖ కార్యదర్శి, ముఖ్య అధికారులకు మంత్రి ఫరూక్ సూచించారు. జీపి, ఏజీపీల పని తీరును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి సమీక్షించి ప్రభుత్వ ఇంట్రెస్ట్ ను కాపాడేలా, జాప్యం లేకుండా సత్వరంగా న్యాయం జరిగేందుకు కృషి చేసేలా చూడాలని అన్నారు. ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీని రూపొందించేందుకు జిఓఎం సమావేశాలు సకాలంలో నిర్వహించి జి ఓ ఎం సూచనల మేరకు త్వరగా రూపొందించాలని ఆదేశించారు.జ్యుడిషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పథకం క్రింద ఎక్కువగా కేంద్ర నిధులు రాబట్టడానికి అన్ని చర్యలు చేపట్టి, కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com